RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మార్చి : 25 మంగళవారం సంపుటి : 29 సంచిక : 70




2 లో

## పేదల ఆరోగ్యానికి భరోసా....ముఖ్యమంత్రి సహాయ నిధి

- ఎమ్మెల్యే ముత్తుముల

# ఒంగోలు సబ్ జైలుకు వైకాపా నేత ఆళ్ల

- రాజకీయ దురుద్దేశంతోనే అరెస్టు చేశారంటున్న వైసీపీ శ్రేణులు
- వేడెక్కుతున్న వై.పాలెం రాజకీయాలు



(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

త్రిపురాంతకం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీపీ అభ్యర్థి ఆళ్ల ఆంజనేయ రెడ్డి అరెస్ట్, జిల్లా రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించింది. ఎస్సీలను దూషించాడు అంటూ కేసు నమోదు చేసిన పోలీసులు ఆయన ను అరెస్టు చేసి సోమవారం మార్కాపురం కోర్టులో హాజరు పరిచారు. మార్కాపురంలో న్యాయమూర్తి ఆయనకు రిమాండ్ విధిస్తూ, ఒంగోలు సబ్ జైలుకు తరలించారు. ఎంపీపీ అభ్యర్థిగా బరి లో ఉన్న ఆళ్ల ఆంజనేయ రెడ్డి ని, అరెస్టు చేయడం, జైలుకు తరలించడంతో జిల్లా రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఈనెల 27 న ఎంపీపీ ఎలక్షన్లు జరుగుతున్న క్రమంలో,త్రిపురాంతకం మండలంలో టిడిపి అనూహ్యంగా పావులు కలపడం ప్రారంభించిందా? అనే అనుమానం ఆళ్ల ఆంజనేయ రెడ్డి అరెస్ట్ తో ప్రారంభమైంది. ఉన్న ఎంపీటీసీలు అంతా వైసీపీకి చెందిన వారే కావడం, ఒక్కరు మాత్రమే ఇటీవల టిడిపి పంచన చేరడంతో టీడీపీ నాయకులు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ, మిగిలిన వారిని కూడా టిడిపిలో చేర్చుకొని త్రిపురాంతకం ఎంపీపీ సీటు ను హస్తగతం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు స్పష్టమవుతుంది. ఈ క్రమంలోనే ఎస్సీలను దూషించాడు అంటూ కేసు నమోదు చేయించడం, అరెస్ట్ కావడం, జైలుకు పంపడం అన్నీ చకాచకా సాగిపోయాయి. దీని పైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బగ్గుమన్నాయి. ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి అదే స్థాయిలో టిడిపి పై మండిపడ్డారు. ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కూడా త్రిపురాంతకం వచ్చి పార్టీ శ్రేణులకు వెన్నుదన్నుగా ఉంటామంటూ భరోసా ఇస్తూ,టిడిపి ప్రభుత్వాన్ని తూర్పార పట్టారు.

2 లో

## మా భూమి మాకు ఇప్పించండయ్యా..!

- మాజీ మంత్రి సురేష్ పై ఆరోపణలు
- సబ్ కలెక్టర్ కార్యాలయ ఏఓ రవీంద్రా రెడ్డి కి వినతి పత్రం



2 లో

## కూటమి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రతి కార్యకర్త ప్రజలకు వివరించాలి




- కే ఎస్ ఎస్ ద్వారా తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి
- త్రిపురాంతకం మండల టీడీపీ కేడర్ కు దిశా నిర్దేశం చేసిన ఎరిక్షన్ బాబు

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (మార్చి 24): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన త్రిపురాంతకం మండల పార్టీ శ్రేణుల సమావేశంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా

2 లో

## ఒంగోలు సబ్ జైలుకు వైకాపా నేత ఆళ్ల

మొదటి పేజీ తరువాయి ...

ఎంపీపీ పదవి కోసం రాజకీయ అనైతిక చర్యలకు పాల్పడడమే కాకుండా, అక్రమంగా కేసులు బనాయించి అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేయడం ఎక్కడి రాజకీయం అంటూ ఈ సందర్భంగా నాయకులు టిడిపి పై విరుచుకుపడ్డారు.మొత్తం మీద జిల్లాలో త్రిపురాంతకం ఎంపీపీ ఎపిసోడ్ సంచలనం సృష్టించిందనే చెప్పాలి.

### కూటమి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రతి కార్యకర్త ప్రజలకు వివరించాలి

మొదటి పేజీ తరువాయి ...

కుటుంబ సాధికార సారథులను ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కేడర్ కు పిలుపునిచ్చారు. ప్రతి 60 మంది ఓటర్లకు ఒక సారథి ఉంటారని వారికి ప్రభుత్వ కార్యక్రమాలను తెలియజేయడంతో పాటు పార్టీ బలోపేతానికి సారథి కృషి చేస్తారని ఎరిక్షన్ బాబు తెలిపారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కోరారు. ప్రతి కార్యకర్తకు తాను అందుబాటులో ఉంటానని, కార్యకర్తకు ఏ కష్టం వచ్చిన ముందుండి ఆదుకుంటానని ఎరిక్షన్ బాబు కేడర్ కు ధైర్యం అందించారు. కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేకూర్చడమే లక్ష్యమని ఎరిక్షన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం మండల టీడీపీ అధ్యక్షులు మేకల వలరాజు యాదవ్, ముఖ్య నాయకులు,గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మా భూమి మాకు ఇప్పించండయ్యా..!

(అగ్ని ప్రతినిధి మార్కాపురం/యర్రగొండపాలెం)

మా భూమిని మాకు ఇప్పించండి అని యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ కాలానికి చెందిన తూమాటి సాలమ్మ, మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయ ఏఓ రవీంద్రా రెడ్డి కి సోమవారం వినతి పత్రం అందజేశారు. తూమాటి పెద్ద పాపయ్య తండ్రి చిన్న సుబ్బయ్యకు సంబందించిన సర్వే నెంబర్ 28లో 4.50 సెంట్ల భూమిని ప్రభుత్వం 1979 లో పట్టా మంజూరు చేసిందని వారు పేర్కొన్నారు. వైసీపీ నాయకులు,మాజీ మంత్రి సురేష్ అప్పట్లో కబ్జా చేసి, వారి లీడర్ లకు అప్పజెప్పిన మా పొలం భూమిని మాకిప్పించి న్యాయం చేయాలని వేడుకున్నారు. మా కుటుంబం ఆ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. ఈ భూమిని గత వైసీపీ మాజీ మంత్రి ఆదిములపు సురేష్ కీలక పాత్ర వహించి మా పొలం భూమిని అక్రమంగా కబ్జా చేసి ఇదే యర్రగొండపాలెం వైసీపీ లీడర్లకు కోతమాసు సురేష్, మొఘల్ కరిముల్ల, గోగిరెడ్డి అంకమ్మ లకు ఒక ప్రణాళిక ప్రకారం అక్రమంగా కట్టబెట్టాడని వారు పేర్కొన్నారు. కోతమాసు సురేష్, మొఘల్ కరిముల్ల అను వీరిద్దరూ పథకం ప్రకారం రైతులు పొలాలకు వెళ్ళుటకు వీలుగా సొంత ఖర్చులతో వంతెనను నిర్మిస్తున్నట్లు ప్రభుత్వాన్ని, మమ్ములను మోసగించి మీ పొలాలు ఎక్కడికి పోవు రస్తా కోసమే వంతెనను నిర్మిస్తున్నామని మమ్ములను మబ్యపెట్టి, మా భూములను ఆక్రమించుకున్నారని వివరించారు. దీనికి సంబంధించి అప్పటి అధికారులు, మీ పొలం పట్టాలను పరిశీలన కొరకు తీసుకురమ్మని చెప్పారు. అయితే వారి మోసపూరిత మాటలను మేము నమ్మి మా ఒరిజనల్ భూమి పట్టాను వారికి ఇచ్చాము. వారు ఆ పట్టా తీసుకొని మాకు తిరిగి ఇవ్వలేదు. ఈ విషయం మీద పలుమార్లు రెవెన్యు ఆఫీస్ చుట్టూ తిరిగినా, మా ఒరిజనల్ పట్టాలు తిరిగి అడిగిన బెదిరింపులకు పాల్పడి మీకు భూమి లేదు ఏ పట్టా లేదు మీ దిక్కున్న చోట చెప్పుకోండి అన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మేము పలుమార్లు రెవెన్యు అధికారుల చుట్టూ తిరిగినా, వారి అధికార ధన బలం ముందు మాకు న్యాయం జరగలేదని తెలిపారు.మా భూమి అక్రమంగా కబ్జా చేసినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## పేదల ఆరోగ్యానికి భరోసా....ముఖ్యమంత్రి సహాయ నిధి

మొదటి పేజీ తరువాయి ...

అగ్ని న్యూస్, గిద్దలూరు (మార్చి 24): అనారోగ్య పరిస్థితులతో ఆర్థికంగా సతమతమవుతున్న పేద ప్రజలకు "ముఖ్యమంత్రి సహాయ నిధి" ఒక భరోసానిస్తుందని అని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. ఆర్థిక సమస్యలతో ఆరోగ్య చికిత్సకు ఇబ్బంది పడుతున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 4వ విడతలో సుమారు రూ. 23,89,836-00 లక్షల రూపాయలు మంజూరు చేయించామని పేర్కొన్నారు. సోమవారం ఉదయం గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి,లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ఎటువంటి ఆరోగ్య సమస్య వచ్చిన ఎన్డియే ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.నియోజకవర్గంలో ప్రజలకు ఏ ఆరోగ్య సమస్య వచ్చిన తనకు తెలియచేస్తే, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానన్నారు. పేదల ఆరోగ్యానికే ఎన్డీయే కూటమి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని ఎవరు అధైర్య పడొద్దని, ఎన్డీయే ప్రభుత్వం చేసిన మంచిని ప్రతి ఒక్కరూ గుర్తు ఉంచుకోవాలని,పేదలకు మేలు చేయటమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పంచాయతీ నాయకులు పాల్గోన్నారు.ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులు

### అర్ధవీడు మండలం నుంచి..

పల్లెబోయిన రామలక్ష్మి, మొహిద్దిన్ పురం. రూ: 20,000,కర్రె కృష్ణయ్య, వెలగలపాయ, రూ :40,000, తిప్పిశెట్టి చిన్న శేషమ్మ, గన్నేపల్లి, రూ: 30,786.

### బెస్తవారిపేట మండలం నుంచి..

కొండెపోగు రూతు, పాతమల్లాపురం, రూ: 1,18,013, మీనిగా పుల్లయ్య, పి. వెంకటాపురం, రూ: 27,568,మంత్రి శేఖర్, పూసలపాడు, రూ: 30,000,పల్లె ఓబయ్య, కోనపల్లి, రూ: 68,916,పెద్దమల్లు వెంకటేశ్వర్లు, నరసింహునిపల్లి, రూ: 46,288, తుమ్మేటి బాల కొండయ్య, గలిజెరుగుళ్ల, రూ: 50,524,మర్రి సాయన్న, మోక్షగుండం, రూ: 41,754 జొన్నలగడ్డ ప్రశాంత్, సింగారపల్లి, రూ: 62,742,దాసరి పెద్ద గురవయ్య, సింగారపల్లి, రూ:53,147, దూదేకుల నాగూర్, బేస్తవారిపేట, రూ: 37,712, తమ్మిశెట్టి సరోజమ్మ, మోక్షగుండం, రూ: 50,841,

### కంభం మండలం నుంచి..

కొతపల్లి వెంకటేశ్వర్లు, జంగంగుంట్ల, రూ: 92,725,సయ్యద్ హబీబ్, సయ్యద్, హజారత్ గూడెం, రూ: 97,100, కుక్క పుల్లయ్య, కందులాపురం, రూ: 37,100,

### గిద్దలూరు మండలం నుంచి..

గంజి విజేయుడు, గిద్దలూరు,రూ: 1,57,507,బలగాని వెంకట తరుణ్ కుమార్, కొత్తపల్లి, రూ: 1,00,000, షేక్ మొహమ్మద్ రఫీ, గిద్దలూరు, రూ: 1,75,460, గర్రె రత్నమ్మ, గిద్దలూరు, రూ: 80,000,గుమ్మాల వెంకట లక్ష్మమ, త్రిపురాపురం, రూ: 25,000, అంగం అమ్రానాద్, గిద్దలూరు, రూ: 53,500, బుత్తనూరి లక్ష్మి దేవి, కృష్ణంశెట్టి పల్లి, రూ: 40.000, షేక్ కౌసర్, అంకిరెడ్డిపల్లి, రూ: 41,300, నాగలక్ష్మి, త్రిపురాపురం, రూ:23,920, లక్ష్మి నాగేశ్వరి, సంజీవరావుపేట, రూ:42,000, షేక్ మౌషిద్, గిద్దలూరు, రూ:56,587.

### కొమరోలు మండలం నుంచి..

బోనేని జయలక్ష్మమ్మ, హసనాపురం, రూ: 2,18,600, ఇసుకల సృజన్ కుమార్, గోపాలునిపల్లె , రూ: 1,00,504, పోలేపల్లి అనూష, కొమరోలు, రూ: 1,34,251,మూర్క రాజమ్మ, ఎడమకల్లు, రూ: 45,114, ఒసూరి నాగ మణి, ముత్రాసుపల్లి, రూ: 38,651.

### రాచర్ల మండలం నుంచి..

వెంకట మోహన ప్రియ, గుడిమెట్ట, రూ: 40,000,ఇప్పనగండ్ల హుస్సేన్ బీ, చొల్లవీడు, రూ: 48,176,మునగానూరి లక్ష్మి దేవి, కాల్వపల్లి, రూ: 34,050,తాడి రామ చంద్రారెడ్డి, పలుగుంటి పల్లి, రూ: 30,000 లు అందచేశారు.

Certified Mutual Fund Distributor & Financial Consultant

RAMESH MAGULURI
Cell: +91 90193 19694
Services:
• Mutual Funds (SIP/SWP/Lumpsum/Combo Plans/STP/Goal Based Investments)
• Mini PMS
• All Kind of Insurances
• Financial Planning
• Review of Portfolio in Regular intervals
• Handholding until u reach ur financial goals
• Free Consultation

## పని ఒత్తిడి తగ్గించాలి : పంచాయతీ కార్యదర్శులు



అగ్ని న్యూస్,తర్లుపాడు భ(మార్చి 24): పని ఒత్తిడి తగ్గించాలని స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో ఏఓ బుర్రి చంద్రశేఖర్ కు పంచాయితీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు యం బాలకృష్ణ ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్సులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రస్తుతం సాధారణ పరిపాలన బాధ్యతలు కాకుండా, అనేక సర్వేలు, రెవిన్యూ సంబంధిత రెవిన్యూ సదస్సుల పరిష్కారం కూడా సంబంధం లేని పంచాయతీ కార్యదర్శులకు అప్పజెప్పడం తో పని ఒత్తిడి పెరిగి మానసికంగా ఇబ్బంది గురి అయ్యి అనారోగ్య బారిన పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ జూపి పని భారాన్ని తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు కె సుభాకర్, సెక్రెటరీ యం అనూష, ట్రెజరర్ జి శ్వేత పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

AADHAAR

– పంచాయితీ కార్యదర్శి కె సుభాకర్

అగ్ని న్యూస్,తర్లుపాడు(మార్చి 24): తర్లుపాడు గ్రామం లో గల సచివాలయం లో మార్చి 25, 26 వ తేది లలో ఆధార్ క్యాంప్ ను నిర్వహించడం జరుగుతుందని కావున ఈ ఆధార్ క్యాంప్ ని సద్వినియోగం చేసుకోవాల్సింది గా పంచాయతీ కార్యదర్శి కె సుభాకర్ తెలిపారు. చిన్న పిల్లలకు, ఆధార్ లో చేర్పులు మార్పులు కోసం, పేర్లు తప్పిదాలు వంటివి చేస్తారని, ఈ అవకాశాన్ని తర్లుపాడు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

**ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :**

## అర్హులైన వారి అందరికీ గృహాలు మంజూరు చేయాలి



### పుల్లల చెరువు బిజెపి మండల అధ్యక్షుడు నారు రామేశ్వర్ రెడ్డి

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(మార్చి24):పుల్లల చెరువు మండలంలోని అర్హులైన లబ్ధిదారులు అందరికీ గృహాలు మంజూరు చేయాలని పుల్లల చెరువు బిజెపి మండల అధ్యక్షుడు నారు రామేశ్వర్ రెడ్డి కోరారు. సోమవారం మండలంలోని హౌసింగ్ డి ఈ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో డి ఈ సురేష్ బాబు కు నారు రామేశ్వర్ రెడ్డి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నారు రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పుల్లల చెరువు మండలంలోని అర్హులైన లబ్ధిదారులు అందరికీ గృహాలు మంజూరు చేయాలని, కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధిని కోరుకుంటుందని, ప్రభుత్వ అధికారులు ఎటువంటి వివక్ష చూపకుండా అర్హులైన అందరిని గుర్తించి గృహాలు మంజూరు చేయాలని డి ఈ సురేష్ బాబు ను, కోరామని, డి ఈ సురేష్ బాబు కూడా సానుకూలంగా స్పందించి అర్హులైన వారి అందరికీ గృహాలు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఈశ్వర్,బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క యోగేశ్వరరావు ,మస్తాన్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.




## ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ వార్షిక ప్రణాళిక నందు పేరు నమోదు చేసుకోవాలి

అగ్నిన్యూస్,పెద్దారవీడు(మార్చి24): రైతు సాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ ప్రకృతి వ్యవసాయ విభాగం వారి ఆధ్వర్యంలో పెద్దారవీడు మండలం పెద్దారవీడు ఆర్ ఎస్ కే కార్యాలయంలో వ్యవసాయ,ఉద్యానవెలుగు సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానిలో 2025-26 సంవత్సరానికి ప్రకృతి వ్యవసాయ విభాగం వారు వార్షిక ప్రణాళిక తయారు చేస్తున్నారు. వార్షిక ప్రణాళిక ప్రతి గ్రామ సంఘం పరిధి లో ని స్వయం సహాయ సంఘాల ద్వారా ప్రతి రైతు కూడా వారు చేయబోవు మొత్తం విస్తీర్ణం పంట పేరు నమోదు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది.నమోదు చేసుకున్న ఎడల రాబోవు సంవత్సరం ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లక్ష్యంతో ప్రకృతి వ్యవసాయం చేయడానికి వీలవుతుందని తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా ప్రతి రైతు కూడా ప్రకృతి వ్యవసాయం కచ్చితంగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలియజేయడం జరిగింది .ఇందుకోసం వ్యవసాయ , ఉద్యాన , వెలుగు సిబ్బంది సహకారం ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ఎంతో అవసరమని తెలియజేశారు. ఇందుకోసం అందరూ కూడా కలిసికట్టుగా గ్రామాల్లో పనిచేయాలని తెలియజేశారు . ప్రస్తుత తరుణంలో ప్రకృతి వ్యవసాయం ఎంతో అవసరమని యం ఏ ఒ తెలియ జేశారు. మహిళా సంఘాల్లోని సభ్యులందరూ కూడా ప్రకృతి వ్యవసాయం చేసేలా చూడాలని ఏ పి యం వి ఓ ఏ లకి తెలియజేశారు. రైతులందరూ కూడా ప్రకృతి వ్యవసాయం చేసినట్లయితే పెట్టుబడి తగ్గడంతో పాటు మంచి దిగుబడును సాధించవచ్చు అని ఏ పి సి ఎన్ ఎఫ్ సిబ్బంది తెలియజేశారు రైతులువారి అనుభవం పంచుకున్నారు. ఎపీయం మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం గురించి మహిళా సంఘాల్లోని ప్రతి మహిళా రైతును కూడా చైతన్యవంతులు చేయాలని ఈ వార్షిక ప్రణాళిక నందు ప్రతి కుటుంబం కూడా భాగ్యస్వామ్యం అయ్యేలా చూడాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అగ్రికల్చర్ ఏం ఏ ఓ. బుజ్జి బాయ్, సెర్ప్ ఏ పి యం కృపమ్మ, సి సి సుబ్బమ్మ బాయ్, ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ దాదు లలితమ్మ, వి. రవీంద్ర, ఎల్ 1, ఎల్ 2 లు వేన్న కాశిరాంరెడ్డి, అమ్మిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలు, రైతులు, వి ఓ ఏ లు, వి ఏ ఏ లు యం యం ఓ, ఓ బి లు , ఐ సి ఆర్ పిలు హాజరు కావడం జరిగింది.

## క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ర్యాలీ



అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 24): ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం పురస్కరించుకొని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ పద్మావతి ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణ పురవీధులలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు,జ్వరము, బరువు తగ్గిపోవడం, ఛాతిలో నొప్పి మొదలగు లక్షణాలు ఉన్నవారు దగ్గరలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలలో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూపీహెచ్సి వైద్యాధికారులు డాక్టర్ శ్రావణ్, డాక్టర్ శివారెడ్డి ఎస్ టి ఎస్ గోవిందరాజులు ఎం పి హెచ్ ఎస్ ఎన్ ఆవులయ్య, లక్ష్మి రెడ్డి ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు ఎంపీహెచ్ఈఓ నాగేంద్రరెడ్డిలు పాల్గొన్నారు.

## నవచేతన..ఆదర్శాలతో చిన్నారుల అభివృద్ధి



**- సీడీపీఓ నీలోఫర్ బేగం**

అగ్ని న్యూస్,బేస్తవారపేట(మార్చి 24)బీ నవ చేతన, ఆదర్శల తో చిన్నారుల అభివృద్ధి సాధ్యమని ఐసిడిఎస్ సీడీపీఓ నీలోఫర్ బేగం అన్నారు. సోమవారం పోషణ్ భీ.. ఫడాయి భి శిక్షణ కార్యక్రమం ను ఆమె ప్రారంభించారు. ఐ.సి.డి.యస్ ప్రాజెక్ట్ పరిధిలోని కార్యకర్తలు అందరు 3 రోజుల శిక్షణా కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మొదటి రోజు “పడాయిబీ” లో 0-3 సం. పిల్లలకు నేర్పించే అంశాలను నవచేతన అని, 3-6 సం? పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో నేర్పించే అంశాలను ఆదర్శాలని అంటారని తెలిపారు. ఈ విధానాలు  పిల్లలకు ఏ విధంగ నేర్పించాలో కార్యకర్తలు అవగాహన పెంచుకోవాలి అని సీడీపీఓ సూచించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు వి. నాగ చెంచులక్ష్మి, పి. విజయ బాయి, డి. రమిజాబి, వి. గాలెమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.




## విధులు డుమ్మా కొట్టే డాక్టర్ పై చర్యలు ఉంటాయా...?



అగ్నిన్యూస్,పెద్దారవీడు(మార్చి24): పిహెచ్సి లో జరిగిన అక్రమాలపై బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి  విచారణ నిర్వహించారు. ఇప్పటికైనా న్యాయం జరిగేనా అని మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు. గతంలో ఈ డాక్టర్ సరిగా డ్యూటీలకు రారు అని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎన్నిసార్లు స్పందనలో ఫిర్యాదు ఇచ్చినప్పటికీ సరిగా స్పందించలేదు. మొన్న సీఎం మార్కాపురం పర్యటనలో వచ్చినప్పుడు గ్రామంలోని కొందరు పెద్దారవీడు పి.హెచ్.సి పై ఫిర్యాదు చేయడం జరిగింది . అందులో డాక్టర్ ఎప్పుడూ కూడా సరిగా పిహెచ్సికి రారని నెలలో కేవలం నాలుగైదు రోజులు మాత్రమే వస్తారని ఒంగోలులో ఉంటారని కంప్లైంట్ ఇవ్వడం జరిగింది.అలాగే గాజులపల్లి విజయలక్ష్మి అనేటువంటి ఏఎన్ఎం రెగ్యులరైజేషన్ అక్రమంగా జరిగిందని ఆమెపై అనేక ఎఫ్ఐఆర్లు ఉన్నప్పటికీ ఆమెను రెగ్యులర్ చేశారు. ఇది ఎలా జరిగింది అని అనేకమార్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారి కార్యాలయంలో ఫిర్యాదులు చేసినప్పటికీ వారు సరిగా పట్టించుకోక ఇన్నాళ్లు నాన్చుడు ధోరణి అవలంబించారు. ఇప్పుడు సీఎం కు ఫిర్యాదు అందిన తరువాత హడావిడిగా డిఎం అండ్ హెచ్ ఓ  వచ్చి ఎంక్వయిరీ జరిపారు. ఆమెను ఎలా రెగ్యులరైజ్ చేశారనీ, అలాగే ఇంక్రిమెంట్లు ఎలా ఇచ్చారు, డాక్టర్ నెలల తరబడి ఆబ్సెంట్ అయినప్పటికీ ఆయనకు జీతాలు ఎలా డ్రా చేశారు, ఆయన నెలలో కేవలం నాలుగైదు రోజులు మాత్రమే డ్యూటీకి వస్తారు. ఆయన ఇక్కడికి వచ్చిన తర్వాతనే రెగ్యులరైజ్ కూడా అయ్యారు. మరి ఆయనపై ఎటువంటి చర్యలు తీసుకుంటారు అని గ్రామ ప్రజలు అడుగుతున్నారు.ఆయన సరిగా డ్యూటీకి రాకపోవడం వల్ల పీహెచ్సీలో మిగతా సిబ్బంది కూడా సరిగా పనిచేయటం లేదు నైట్ డ్యూటీ లో ఉండవలసిన నర్సులు ఎప్పుడూ ఉండరు. ఏదైనా ఎమర్జెన్సీ రాత్రి వస్తే మార్కాపూర్ పొమ్మని చెప్తారు అక్కడున్న వాచ్మెన్. కావున దీనిపై సమగ్రమైన విచారణ జరిపి వీలైనంత త్వరగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు గా బాలకృష్ణ



అగ్ని న్యూస్,తర్లుపాడు (మార్చి 24): మండలం లోని గ్రామ పంచాయితీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు గా బాలకృష్ణ ఎన్నికయ్యారు. ఈపిఓఆర్డీ టి సుకుమార్ అధ్యక్షతన జరిగిన ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. అధ్యక్షులుగా యం బాలకృష్ణ, ఉపాధ్యక్షులు గా కె సుభాకర్, సెక్రటరీ గా యం అనూష, ట్రెజరర్ గా జి శ్వేత ను ఏనుకున్నట్లు పంచాయితీ కార్యదర్సులు తెలిపారు. ఈ కార్యక్రమం లో పంచాయితీ కార్యదర్సులు రామాంజనేయ రెడ్డి కాలంగి శ్రీనివాసులు, జె పద్మ, పిన్నిక గోపి, సంఞ మహేష్,ఓబుల్ రెడ్డి, పద్మ,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ భీ పడాయి భీ శిక్షణ



అగ్ని న్యూస్,తర్లుపాడు(మార్చి 24):మండలం లోని కలుజువ్వలపాడు గ్రామం లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రారంభించిన “పోషణ్ భీ, పధాయ్ భీ” కార్యక్రమం పై అంగన్వాడీ కార్యకర్తలకు సిడిపిఓ బీ సుశీల దేవి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం “పోషణ తో పాటు విద్య, అంగన్వాడీ మరియు పోషణ్ 2.0 కింద ప్రారంభ బాల్య సంరక్షణ మరియు విద్యా కార్యక్రమం అని తెలిపారు. 6 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలందరి సమగ్ర అభివృద్ధిని నిర్ధారించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, జాతీయ విద్యా విధానం క్రింద గుర్తించబడిన కీలకమైన అభివృద్ధి డొమైన్‌లలో వారి నైపుణ్యాలను పెంపొందించడం పై దృష్టి సారించిందన్నారు. శారీరక,మోటార్, అభిజ్ఞా, సామాజిక-భావోద్వేగ-నైతిక, సాంస్కృతిక,కళాత్మకం, మరియు ‘పోషన్ భీ పధాయ్ భీ’ కింద కమ్యూనికేషన్ మరియు ప్రారంభ భాష, అక్షరాస్యత మరియు సంఖ్యాశాస్త్రం అభివృద్ధి, ఇది జాతీయ విద్యా విధానం మరియు మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖఏర్పాటు చేసిన ఈసీసీఈ టాస్క్‌ఫోర్స్ సిఫార్సులను అనుసరించి రూపొందించబడిందని అన్నారు. టాస్క్ ఫోర్స్ సిఫార్సులు, రాష్ట్ర ప్రభుత్వాలు, నిపుణులు మరియు ముఖ్యంగా తల్లిదండ్రులు మరియు సమాజంతో సమగ్ర సంప్రదింపుల ఫలితం ఈ కార్యక్రమం అని అన్నారు. పోషణ్ భీ పధాయ్ భీ అనేది పిల్లలకు సమగ్రమైన మరియు నాణ్యమైన ప్రారంభ ప్రేరణ మరియు పూర్వ ప్రాథమిక విద్యను ప్రోత్సహించడం, అభివృద్ధికి తగిన బోధనా పద్ధతులను ఉపయోగించడం మరియు ప్రాథమిక విద్యతో పాటు చిన్ననాటి ఆరోగ్యం మరియు పోషకాహార సేవలతో సంబంధాలను నొక్కి చెప్పడంపై దృష్టి పెడుతుందని చెప్పారు. పోషణ్ భీ, పధాయ్ భీ కార్యక్రమం అంగన్వాడీ సేవికలకు ప్రాథమిక ఉపాధ్యాయ బోధనా మాధ్యమంగా మాతృభాషను అందిస్తుంది, వివిధ రకాల బోధనా-అభ్యాస సామగ్రిని దృశ్య సహాయాలు, ఆడియో సహాయాలు, ఆడియో-విజువల్ మరియు శారీరక-కైనెస్థెటిక్ సహాయాలు అందిస్తుందని చెప్పారు.దేశ భవిష్యత్తు తరాల పునాదలను బలోపేతం చేయడంలోసమాజాలను పాల్గొనేలా చేయడానికి జన్ ఆందోళనను నిర్మించడంలోసహాయపడుతుందని, ప్రతి బిడ్డకు ప్రతిరోజూ కనీసం రెండు గంటల పాటు అధిక నాణ్యత గలప్రీ-స్కూల్ బోధనఅందించబడుతుంది అన్నారు. ఎన్ఈపీలో పేర్కొన్నట్లుగా,అంగన్వాడీ కేంద్రాలు అధిక నాణ్యత గల మౌలిక సదుపాయాలుఆట పరికరాలు మరియు బాగా శిక్షణ పొందిన అంగన్వాడీ కార్యకర్తలు,ఉపాధ్యాయులతో బలోపేతం చేయబడతాయిఅని తెలిపారు. ఈకార్యక్రమంలో మార్కాపురం సూపర్ వైజర్స్ అరుణ కుమారి,రవి కుమారి,తర్లుపాడు సూపర్ వైజర్ కృష్ణవేణి మార్కాపురం, తర్లుపాడు మండల అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# సమాజ సేవకు దక్కిన గౌరవం..
# కశ్శెట్టి కి ఘన సత్కారం



అగ్ని న్యూస్,మార్కాపురం(మార్చి 24 ): మార్కాపురం లో జరిగిన లయన్స్ క్లబ్ సమావేశంలో జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ గోపీచంద్, సమాజహితం కోసం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు కశ్శెట్టి జగన్ ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ తాను సమాజానికి చేసే సేవాకార్యక్రమాలు గుర్తించి సన్మానించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ టి రామకృష్ణ రావు, ట్రెజరర్ రంగయ్య, ఏరియా క్లబ్ సభ్యులు పులి శ్రీనివాస ప్రసాద్, భూపతి కాశయ్య,క్లబ్ ప్రతినిధులు కొండ వీటి కృష్ణమూర్తి, కోలా ప్రభాకర్, నరసింహారావు, ఆరికట్ల నారాయణ,రంగాచారి ఇంకా ఇతర జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.

# టీటీడీ పాలకమండలి నిర్ణయాలు ఇవే..!



(అగ్ని ప్రతినిధి, తిరుమల)

అన్నమయ్య భవనంలో సోమవారం జరిగిన తితిదే ధర్మకర్తల మండలి సమావేశం తీర్మానాలను ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు లు మీడియా కు తెలిపారు.రూ.5258.68 కోట్లతో టీటీడీ వార్షిక బడ్జెట్‌కు ఆమోదం తెలిపింది అని అన్నారు. రాష్ట్రాల రాజధానుల్లో ఆలయాలు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.ఇతరదేశాల్లోనూ శ్రీవారి ఆలయాలు నిర్మించాలని ట్రస్ట్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది అని అన్నారు.త్వరలో వీఐపీ బ్రేక్ దర్శన వేళల్లో మార్పులు ఉంటాయి అని,శ్రీవారి ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.సైన్స్ సిటీకి కేటాయించిన 20ఎకరాలు తిరిగి స్వాధీనం చేసుకుంటామని,తిరుమలలో అనధికార హాకర్లపై చర్యలకు నిర్ణయం తీసుకుంటాం అని తెలిపారు.ఆగమ సలహా మండలి రద్దు చేయనున్నట్లు తెలిపారు. రూ.26 కోట్లతో 1,500 గదులకు మరమ్మతులు చేస్తామని చెప్పారు. ముంతాజ్ హోటల్ అనుమతులు రద్దు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. జూ పార్క్ నుంచి కపిలతీర్థం వరకు ప్రైవేటు నిర్మాణాలు లేకుండా తీర్మానం చేశామని చెప్పారు.తితిదేలోని శాశ్వత ఉద్యోగులకు 3 నెలలకు ఒకసారి సుపథం టికెట్లు ఇచ్చి స్వామివారి దర్శనం కేటాయింపు ఇస్తామని,తిరుమలలో లైసెన్స్ లేని దుకాణాలు ఖాళీ చేయిస్తాం అని స్పష్టం చేశారు.



RK అగ్ని న్యూస్ The Power Of Truth
25 మంగళవారం, మార్చి 2025

## యువత బెట్టింగ్ యాప్ ల భారిన పడి భవిష్యత్తు పాడు చేసుకోవద్దు




**- ఎస్సై పి. అనిల్ కుమార్**

అగ్ని న్యూస్,పెద్దారవీడు (మార్చి 24): ఇటీవల కాలంలో యువత ఆన్లైన్ జూదానికి అలవాటు పడి, బెట్టింగ్ యాప్ లను ఉపయోగించి లక్షల రూపాయలు పోగోట్టు కుంటున్నారని, ఇంట్లో వాళ్ళకు తెలియకుండా క్రెడిట్ కార్డులు, ఆన్లైన్ చీటీల ద్వార అప్పు చేసి వాటిని తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, తల్లి దండ్రులు కూడా వారి పిల్లలపై శ్రద్ధ వహించి ఇలాంటి వాటి బారిన పడకుండా చూసుకోవాలని పెద్దారవీడు ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు.
ఐపీఎల్ నేపథ్యంలోబెట్టింగ్లు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అనిల్ కుమార్ హెచ్చరించారు. పెద్దారవీడు మండల పరిధిలో బేట్టింగ్ లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆన్లైన్ బెట్టింగ్లు, గుంపులు, గుంపులుగా కూర్చోని సెల్ చూస్తూ బెట్టింగ్ లు నిర్వహించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. క్రికెట్ బెట్టింగ్ వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడ డమే కాకుండా, డబ్బులు పోగొట్టుకుని దిక్కుతోచని పరిస్థితుల్లో ఆత్మహత్య లకు పాల్పడుతున్నారన్నారు. చుట్టుప క్కల ఇళ్లలో గానీ, షాపుల్లో గానీ క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## స్వ ధర్మం లోకి హిందువులు



అగ్ని న్యూస్,కొనకనమిట్ల (మార్చి 24):

మండల కేంద్రము కొనకనమిట్ల లోని శ్రీరామదూత క్షేత్రం నందు సంస్కృతీ దీక్షా యజ్ఞం ఆదివారం జరిగింది. మొత్తం 21 కుటుంబాల నుండి 84 మంది స్వధర్మంస్వీకరించారని విశ్వ హిందు పరిషత్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడిశెట్టి చిన్న వీరా రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘటన కార్యదర్శి నర్ల వెంకట రెడ్డి,ధర్మ రక్షకులు బాలు,నాగిరెడ్డి పాల్గొన్నారు. మతం మారిన వారిని ఒప్పించి తిరిగి స్వధర్మంలోకి తీసుకుని వచ్చే ప్రక్రియ నిరంతరము కొనసాగుతోంది అని వీరా రావు తెలిపారు.



# వేసవి సెలవుల్లో మార్పు..! ఏప్రిల్ 7 నుండి అడ్మీషన్లు..!!



(అగ్ని ప్రతినిధి,విజయవాడ)

ఇంటర్ విద్యలో కీలక మార్పుల అమలుకు ప్రభుత్వం అకడమిక్ క్యాలెండర్ సిద్ధం చేసినట్లు సమాచారం. ఏటా జూన్ 1 న ప్రారంభమయ్యే ఇంటర్ విద్యా సంవత్సరం ఈ ఏడాది ఏప్రిల్ 1 న మొదలు కానుంది. 7 న అడ్మిషన్లు స్టార్ట్ చేసి 24 వరకు క్లాసులు నిర్వహిస్తారు. ఆపై మే నెలాఖరు వరకు సెలవులు ఉండగా, జూన్ 2 న తిరిగి కాలేజీలు ప్రారంభం అవుతాయి. మొత్తం 235 రోజులు తరగతులు జరగనున్నాయి. వేసవి సెలవులు కాకుండా 79 హాలిడేస్ ఉంటాయని ఎపి ఇంటర్ విద్యామండలి ప్రకటించింది.

## హోమ్ కంపోస్టింగ్, పోషక, కిచెన్ గార్డెన్, మిద్దె తోటల పెంపకంపై శిక్షణ కార్యక్రమం



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (మార్చి 24): మండలం లోని యర్రగొండపాలెం రైతు సేవా కేంద్రం నందు యర్రగొండపాలెం సబ్ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల రైతు సేవ కేంద్ర సిబ్బందికి, వ్యవసాయ అధికారులకు హోమ్ కంపోస్టింగ్, పోషక, కిచెన్ గార్డెన్, మిద్దె తోటల పెంపకంపై శిక్షణ కార్యక్రమం సహాయ వ్యవసాయ సంచాలకులు కె. నీరజ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో డీటీసీ డి ఆర్ సీ ఎస్ రామ్మోహన్ వివిధ రకాల కంపోస్టు పిట్లు తయారీ గురించి, మిద్దె తోటలు, ప్రతి తోటలు పెంపకంలో తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించారు. రైతు సేవ కేంద్ర సిబ్బంది ఈ శిక్షణ కార్యక్రమంలో పూర్తి సమాచారాన్ని తెలుసుకొని వారి సందేహాలను కూడా నివృత్తి చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు, డి ఆర్ సి,ఎ డి ఎ, జే .వెంకట్రావు హైడ్రోఫోనిక్ కల్టివేషన్ గురించి వివరించారు. డిఆర్సి వ్యవసాయ అధికారులు వి వెంకట శేషమ్మ, ఏ శైలజరాని, హోమ్ కంపోస్టింగ్ పోషక కిచెన్ గార్డెన్, పెరటి మిద్దె తోటల పెంపకం గురించి పి పి టి ద్వారా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి పి. ఆదిరెడ్డి, ఉద్యానశాఖ లో అమలులో ఉన్న పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, నాలుగు మండలాల రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొనడం జరిగింది.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)